# సాంఘిక సంక్షేమ శాఖా? అక్రమార్జన శాఖా?!

హాస్టల్ విద్యార్థుల సంక్షేమం కోసం పాటుపడాల్సిన సాంఘిక సంక్షేమ శాఖ ప్రస్తుతం మామూళ్ళ మత్తులో మునిగి తేలుతున్నది. విద్యార్థుల సంక్షేమాన్ని ప్రక్కన పడేసి తమ సంక్షేమం కోసం సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తెగ శ్రమిస్తున్నారు.

ఉన్నతాధికారులకు ప్రతినెల మామూళ్లు సమర్పించుకోవాల్సి రావడంతో హాస్టల్ విద్యార్థుల పొట్టలు కొట్టక తప్పడం లేదంటున్నారు వార్డెన్లు. విద్యార్థుల కడుపులు మాడ్చి మిగిలిన సొమ్ములో సగభాగం అధికారులకు ఇచ్చి మిగిలిన సగభాగం వార్డెన్లు తీసుకుంటుంటారు. సాంఘిక సంక్షేమ శాఖలో పలు సంవత్సరాల నుంచి మామూళ్లు పుచ్చుకునే కార్యక్రమం నిరాటంకంగా సాగిపోతుంది. జిల్లా కలెక్టర్ రవిచంద్ర సాంఘిక సంక్షేమ శాఖ వార్డెన్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పలు దఫాలు అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేకుండా చూసుకోమని, సున్నితంగా హెచ్చరికలు చేశారు. అయినా కూడా హాస్టల్ వార్డెన్లు విద్యార్థుల పొట్ట కొట్టడం మానలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో కలెక్టర్ ఈ మాసంలో 12 మంది వార్డెన్లను సస్పెండ్ చేసి మరికొందరికి ఛార్జి మెమోలు జారీ చేశారు.

ఇంతవరకూ కలెక్టర్ రవిచంద్ర తీసుకున్న చర్యలను అభినందించాల్సిందే. సాంఘిక సంక్షేమ శాఖలో పెద్ద తిమింగలాలను వదిలి చిన్న చేపలపై కలెక్టర్ చర్యలు తీసుకోవడంపై ఆ శాఖలో రసవత్తర చర్చ జరుగుతున్నది. ఎటువంటి విచారణ లేకుండానే వార్డెన్ల సస్పెన్షన్ కార్యక్రమం ఏకపక్షంగానే జరిగిందన్న వాదన బలంగా వినిపిస్తున్నది.


నెల్లూరు కొండాయపాలెం గేటు వద్ద గల హాస్టల్ గదిలో పైకప్పు.

కిందిస్థాయి సిబ్బందిపై వేటు వేస్తేనే పైస్థాయి అధికారులు గాడిన పడతారని కలెక్టర్‌గారి భావన. కానీ పైస్థాయి అధికారుల అవినీతి మూలంగానే కిందిస్థాయి సిబ్బంది అవినీతి, అక్రమాలకు పాల్పడాల్సి వస్తుందని మరో వాదన వినిపిస్తున్నది.

హాస్టల్ విద్యార్థుల భోజనం కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులలో సగభాగం సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల జేబుల్లోకి వెళ్లిపోతున్నాయి. హాస్టల్ వార్డెన్‌ల నుంచే కాకుండా సాంఘిక సంక్షేమ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల నుంచి కూడా ఆ శాఖ సిబ్బంది, అధికారులు లంచాలు వసూలు చేస్తుంటారు. జిల్లాలోని వివిధ కళాశాలలకు మంజూరు చేస్తున్న స్కాలర్‌షిప్పుల విషయంలో కూడా కళాశాలల యాజమాన్యాలు వీరికి మామూళ్లు సమర్పించుకోవాలి.

జిల్లాలో మొత్తం మీద సాంఘిక సంక్షేమ హాస్టల్స్ 152 వున్నాయి. వీటిలో బాలికలకు 49, బాలురకు 103 హాస్టల్స్ వున్నాయి. 3 నుంచి 7వ తరగతి వరకు చదివే విద్యార్థులకు 112 రూపాయలు, 9 నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు 330 రూపాయలు ప్రతినెల ప్రభుత్వం కేటాయిస్తుంది. ఇవి ఎంతమేర సరిపోతాయన్నది తేలాల్సిన ప్రశ్న. మళ్ళీ ఈ మొత్తంలో కొల్లకొట్టుడంటే విద్యార్థులు తినేదేమిటి?

> సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే హాస్టళ్లలో ఏడవ తరగతి లోపు చదివే విద్యార్థులకు 112 రూపాయిలు, ఎనిమిది నుంచి పదవ తరగతి చదివే వారికి నెలకు 330 రూపాయలను ప్రభుత్వం మెస్ బిల్లుగా మంజూరు చేస్తున్నది. ఈ మొత్తాలలో సగానికి పైగా వార్డన్లు తినేస్తుంటే పిల్లలు ఏం తిని బ్రతుకుతారు.

152 హాస్టళ్ల పనితీరును పరిశీలించేందుకు 10 మంది సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను ప్రభుత్వం నియమించింది. అయితే వీరు హాస్టళ్ల పనితీరును పర్యవేక్షించడం బదులు వార్డెన్ల నుంచి ప్రతినెల మామూళ్ల వసూలు చేయడానికే అధిక ప్రాధాన్యతనిస్తుంటారు.



మెనూను చూస్తే నోరూరుతుంది... కానీ పెట్టేవారెవరు?

ఒక్కో హాస్టల్ వార్డెన్ నుంచి ప్రతి నెల 500 నుంచి వెయ్యి రూపాయల వరకు ఎ.ఎస్.డబ్ల్యు.ఓలు వసూలు చేస్తారు. వసూలుచేసిన మొత్తంలో 50 వేల రూపాయలను సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సీతామహాలక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారికి 20వేలు ముట్టచెప్పి మిగిలిన సొమ్మును ఎ.ఎస్.డబ్ల్యు.ఓలు స్వాహా చేస్తుంటారు.

సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు సంవత్సరానికి దరిదాపులు

తరువాయి 14వ పేజీలో

## హాస్టళ్లపై చిన్నచూపు!

సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నది. హాస్టల్స్‌కు విడుదల చేయాల్సిన నిధులు విడుదల చేయకుండా ఇరిగేషన్ ప్రాజెక్టులకు దారి మళ్లిస్తుంది. మరో ప్రక్క సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల విద్యార్థులకు మంజూరు చేయాల్సిన స్కాలర్‌షిప్పు నిధులను కూడా విడుదల చేయడం లేదు. విద్యార్థులు పలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు.



*జి.విజయకుమార్,*
*ఎబివిపి ప్రచారకార్యదర్శి, నెల్లూరు*

## దుస్థితిలో హాస్టళ్లు!

సంక్షేమ హాస్టళ్లకు కేటాయించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర ప్రాజెక్టులకు దారిమళ్లిస్తుంది. దీంతో సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి మరింత దిగజారిపోతున్నది. హాస్టళ్లలో వుండే విద్యార్థులకు సంవత్సరానికి 24 రకాల వస్తువులు అందజేయాల్సి వుండగా వీటిలో సగం కూడా ప్రభుత్వం అందజేయలేకపోతున్నది.



*టి.వి.వి.ప్రసాద్,*
*ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు, నెల్లూరు*





ఏ దేశ మేగినా ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని, 'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల సాంప్రదాయం

పాఠకులకు ప్రత్యేక కానుక

డెబ్బయ్ తొమ్మిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో కొంగ్రొత్త కానుకగా "సమయ్" అలారం టైమ్ పీస్ అందిస్తున్నాము.
1-12-2007 నుండి 31-3-2008 మధ్య
సంవత్సర చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

సంవత్సర చందా రూ.200

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు స్కీమ్ కాలపరిమితి ముగిసేలోగా మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

జమీన్‌రైతు
వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 0861-2327354

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక

## కృష్ణపట్నం నిర్వాసితులకు 103కోట్లు!

కృష్ణపట్నం పోర్టు నిర్మాణం మూలంగా నిర్వాసితులైన వారికి ప్రభుత్వం 103 కోట్ల రూపాయలను చెక్కుల రూపంలో అందజేసింది. సర్వేపల్లి శాసనసభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి నాలుగు రోజుల కిందట ఈ మొత్తాన్ని నిర్వాసితులకు పంపిణీ చేశారు. నాలుగువేల మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు కోసం సేకరించిన

### రాష్ట్రంలోనే రికార్డన్న ఆదాల

1,382 ఎకరాల పట్టా భూములకు ఒక్కో ఎకరానికి 7లక్షల 70వేల రూపాయల వంతున పరిహారం అందజేశారు. ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో కృష్ణపట్నం చరిత్రపుటల్లో నిలిచి పోతుందన్నారు. ఎపిజెన్‌కో ఆధ్వర్యాన నేలటూరులో నిర్మితంకానున్న 1600 మెగావాట్ల థర్మల్ ప్రాజెక్టు సామర్ధ్యాన్ని దశలవారీగా నాలుగు వేలకు పెంచుతామని, మూడు ప్రాజెక్టుల కోసం 6,250 ఎకరాలను సేకరించామని చెప్పారు.



నెల్లూరు వేదవ్యాస స్కూల్‌లో సైన్స్‌ఫేర్‌ను ప్రారంభిస్తున్న ఎంఇఓ కె.ఎస్.నరసయ్య. ప్రక్కన డాక్టర్ పర్వతరెడ్డి పెంచలరెడ్డి, స్కూల్ అధినేత బాలాజీ.

# అక్రమార్జనలో ఘనులు!

దొంగలు, నేరస్తులు తాము చేసే నేర కార్యకలాపాలు బయటపడకుండా వుండేందుకు, పోలీసులకు చిక్కకుండా వుండేందుకు కొత్త ఎత్తులు వేస్తుంటారు. ఆత్మకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది తాము చేసే అవినీతి అక్రమాలు తెలియకుండా వుండేందుకు, తాము తీసుకొనే లంచాల కారణంగా ఎసిబి అధికార్లకు దొరకకుండా వుండేందుకు ప్రైవేట్ వ్యక్తులను కార్యాలయంలో ఏర్పాటు చేసుకోవడం లంచాలు మరిగిన సిబ్బంది, అధికారుల వక్రబుద్ధిని తెలియజేస్తుంది. ఈ కార్యాలయంలో ఏ పని జరగాలన్నా, ఇటు

### ఆత్మకూరు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు సిబ్బంది

కాగితం అటు పెట్టాలన్నా సిబ్బంది చేతులు తడపాల్సిందే. లంచం ఇవ్వందే అడుగు కదపరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సిబ్బంది. భూములు, ఆస్తుల క్రయవిక్రయాలకు, ఇతరత్రా కార్యకలాపాల నిమిత్తం వచ్చిన వ్యక్తులను జలగల్లాగా పీల్చి పిప్పిచేసేస్తారు. తాము అడిగినంత ముట్టజెపితే క్షణాల్లో పని చేసి పెడతారు. లేదంటే సూటిపోటి మాటలతో వచ్చిన వారిని హేళనగా మాట్లాడడం పరిపాటి. ఎవరైనా ఎసిబి అధికార్లకు పట్టిస్తారేమోనన్న భయంతో ముందు జాగ్రత్తగా కొంత మంది ప్రైవేట్ వ్యక్తులను ఆఫీసులో వుంచుకొని, వారి ద్వారా ఈ లంచాల తతంగాన్ని నడిపిస్తారు. ప్రైవేట్ వ్యక్తుల ద్వారా ముడుపులు అందుకొని పనులుచేసి పంపి

తొరువ 14వ పేజీలో

## రెవిన్యూ శాఖలో లంచావతారులు

రెవిన్యూ శాఖలో అవినీతి పాల్పడేవారి సంఖ్య ఎక్కువవుతుంది. వివిధ పనుల కోసం వచ్చే రైతు, టిక్కీ అనాన్ని కూడా వదలకుండా అందినంత దిగమింగడం చేస్తున్నారు. ముఖ్యంగా వీఆర్‌ఓలు ప్రతిపనికి రేటు నిర్ణయించి మామూళ్ళ వసూలు చేస్తున్నారు. వీరి అవినీతి, అక్రమార్జనలో పై అధికార్లకు వాటాలు వెళ్తుండడంతో వీరిపైన

### ఇంకొకడు దొలకాడు

చర్యలు తీసుకొనేవారు లేకుండా పోయారు. ఎసిబి అధికార్లకు దొరికేంత వరకూ దొరల్లాగా తిరుగుతున్నారు. తోటపల్లిగూడూరు మండలం సౌత్ ఆములూరు విఆర్‌ఓ కృష్ణారావు లంచాలు దిగమింగడంలో ఘనుడు. ఎంత చిన్న మొత్తమైనా వదలకుండా చేతిలో సొమ్ములు పెట్టందే పనిచేయక పోవడంతో విసిగిపోయిన ఒక రైతు ఎసిబి అధికార్లను ఆశ్రయించి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టించాడు. కేవలం ఆరు వందలకు కుక్కుర్తిపడ్డ విఆర్‌ఓని చూస్తే వీరి లం

తొరువ 14వ పేజీలో



నెల్లూరు బాలాజీనగర్‌లో కోసూరి రత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులను పలకరిస్తున్న ఎన్‌బికెఆర్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ నేదురుమల్లి పద్మనాభరెడ్డి.



కాంగ్రెస్ బిసి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమితుడైన నెల్లూరీయుడు రఘురామ్ ముదిరాజ్‌ను అభినందిస్తున్న ఆ విభాగం రాష్ట్ర ఛైర్మన్ చిత్తరంజన్‌దాస్. ప్రక్కన మాజీ జి.ప.ఛైర్మన్ చెంచలబాబు వున్నారు.

## ఆత్మకూరులో ఇందిరమ్మకు కష్టాలు!

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గృహవసతి కల్పించాలన్న ఆశయంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ పథకం ఆత్మకూరులో నవ్వుల పాలవుతుంది. మొదటి విడతగా ఇప్పటికే పలువురికి ఇళ్లను నిర్మించి ఇచ్చిన ప్రభుత్వం రెండవ విడత ఇందిరమ్మ పథకాన్ని వేగవంతం చేసి సకాలంలో పేదలందరికీ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని భావించింది. కానీ ఆత్మకూరులో మాత్రం అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ పథకం అమలు నత్తనడకన సాగుతుంది. రెండవ విడతగా ఆత్మకూరు పట్టణాన్ని ఎంపిక చేసిన అధికారులు పథకాన్ని అమలు చేయడంలో

### నత్తనడక నడుస్తున్న పథకం

అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. గత ఏడాది ఏప్రిల్‌లో ప్రారంభమైన రెండవ విడత ఇందిరమ్మ పథకం వచ్చే నెలాఖరుకల్లా పూర్తవుతుంది. కానీ ఇప్పటికీ పేదలు ఇంటి నివేశన స్థలాల కోసం, నివాస ధృవీకరణ పత్రాలకోసం నిరీక్షిస్తున్నారు. లబ్దిదారులు ఇళ్ల నిర్మాణం కోసం అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా వివిధ శాఖల మధ్య సమ

తొరువ 14వ పేజీలో

## కోడూరు బీచ్‌లో కొంటె చేష్టలు!

సాంకేతికంగా దేశం రోజురోజుకూ ముందుకు వెళ్తుంటే ప్రయోజనాలతో పాటు, దుర్వినియోగం అదే స్థాయిలో వుంటుంది. ముఖ్యంగా సెల్‌ఫోన్ల వినియోగం పెరగడంతో యువత వాటిని చేతబట్టి అడ్డదారులు తొక్కుతున్నారు. సమాచారానికి వినియోగించే సెల్‌ఫోన్లతో కొంత మంది ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తిస్తున్నారు. సెల్‌ఫోను షాపుల యాజమాన్యాలు అశ్లీల చిత్రాలను సెల్‌ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేసి ఇస్తుండడంతో యువత పెడద్రోవ పడుతున్నది. సెల్‌ఫోన్ కెమెరాలను వినియోగించి మహిళలను, యువతులను బ్లాక్‌మె

### సెల్‌ఫోన్లతో చిత్రీకరిస్తున్నారు

యిల్ చేసే వారి సంఖ్య ఇటీవల ఎక్కువైంది. ముఖ్యంగా జిల్లాలోని మైపాడు, కొత్తకోడూరు సముద్రతీర ప్రాంతాలకు ఎక్కువగా ప్రజలు వస్తుంటారు. బీచ్‌లో స్నానం చేసేవారిని, జంటలను తమ సెల్‌ఫోన్ల ద్వారా ఫోటోలు తీసి ఏడిపిస్తుండడంతో బీచ్‌ల వద్దకు వచ్చే వారు భయపడుతున్నారు. ఇటీవల కొత్తకోడూరులో సముద్రం వద్ద స్నానాలు

తొరువ 14వ పేజీలో



మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దనరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరులోని ప్రభుత్వ వికలాంగుల మహిళా వసతి గృహంలోని వారికి స్వీట్లు పంచుతున్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పందిళ్లపల్లి అరుణమ్మ

# అదిగో... అక్కడే విమానాశ్రయం!



ఇటువంటి విమానం దిగేదెన్నడో?

నాయనా పులివచ్చే కథకు నెల్లూరు పరిసర ప్రాంతాల్లో విమానాశ్రయ ఏర్పాటు స్థలసేకరణకు బాగా పోలిక వుంది. సంవత్సరానికోసారి ఏదో ఒక పరిశీలన బృందం రావడం స్థలాన్ని చూడడం, వెంటనే ఆ ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రచారం జరగడం రియల్ ఎస్టేట్ వ్యాపారులు నాలుగురాళ్లు వెనకేసుకోవడం జరుగుతుంది. పక్షం రోజుల క్రితం విమానాశ్రయ స్థల పరిశీలనకు ఒక బృందం వచ్చింది. సర్వేపల్లి పరిసరాల ప్రాంతాలతోపాటు ఆమంచర్ల - మరుపూరు మధ్య ప్రాంతాలను పరిశీలించి వెళ్లింది.

### రియల్ ఎస్టేట్ మాయలో పడకండి.

20ఏళ్ల క్రితం నెల్లూరులో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేయాలని కొత్తూరు వద్ద 350ఎకరాల భూమిని సేకరించి పెట్టగా ఇందులో కొంత స్థలాన్ని ఎన్జీవోలు, ఇతర ఉద్యోగులకు ఇంటి స్థలాలుగా పంచిపెట్టారు. మిగిలిన భూమిని రాజీవ్ స్వగృహ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వాడేస్తున్నారు. దీనివల్ల ప్రత్యామ్నాయ స్థలాన్వేషణ తప్పడం లేదు. గత ఏడాది జూన్‌లో ఖమ్మం, కడప, నెల్లూరులలో విమానాశ్రయాలను ప్రయివేట్ వ్యక్తుల సహకారంతో నిర్వహించ తలపెట్టినట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో జిల్లాలో ఖాళీగా వున్న

తొరవ 14వ పేజీలో



# ఎసి మార్కెట్‌లో బకాయిలు వసూలు చేయరా?

ఎవరైనా వందల్లో కరెంటు, టెలిఫోన్ బిల్లులు బకాయి పడితే తక్షణం ఈ సౌకర్యాలను పొందే వీలు లేకుండా ఆ ప్రభుత్వ శాఖాధికారులు చేస్తారు. అధికారులే లేని నెల్లూరు కార్పొరేషన్‌కు పన్ను చెల్లించకుంటే ఊరుకోరు. ఆస్తులు జప్తు చేస్తారు. కానీ మార్కెటింగ్ శాఖకు నెల్లూరు ఎసి మార్కెట్‌లో లక్షణంగా వ్యాపారాలు చేసుకొంటూ లక్షలాది రూపాయలు గడిస్తున్న వ్యాపారులు అంగళ్ల తాలూకు అద్దె 66 లక్షల రూపాయలు బకాయి పడివున్నా అడిగే దమ్ము ఏ ఒక్కరికీ లేకుండా పోయింది. దీనికి కారణం ఇద్దరే వ్యక్తులు. ఒకరు మార్కెట్‌ను తమ కనుసన్నలలో శాసించే మార్కెట్ నాగేశ్వరరావు; ఇంకొకరు నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి.

### నేతలు, అధికారులకు చిన్నతనం కాదా?

చిన్నబజారులో వుండిన ఎసి కూరగాయల మార్కెట్‌ను మద్రాస్ బస్టాండ్ వద్ద సువిశాలంగా 3,756 అంకణాల స్థలంలో ఏర్పాటుచేశారు. మత్స్యశాఖ, పురపాలక సంఘం వద్ద లక్షలు వెచ్చించి మార్కెటింగ్ శాఖ ఈ స్థలాన్ని కొనుగోలు చేసింది. మరికొంత మొత్తం వెచ్చించి మార్కెట్‌లో షెడ్లు, బిల్డింగ్, పక్కా రోడ్లు నిర్మించింది. 1996 నవంబర్ నెలలో ప్రారంభించిన ఈ మార్కెట్‌లో అధికార్ల లెక్కల ప్రకారం 136 మంది వ్యాపారులున్నారు. ఎ కేటగిరిలో అంగళ్లు తీసుకున్న వారు 1851 రూపాయలు, బి కేటగిరిలో అంగళ్లు తీసుకొన్న వాళ్లు 1030 రూపాయలు, సి కేటగిరిలో అంగళ్లు తీసుకున్నవాళ్లు 741 రూపాయలు నెలకు అద్దె చెల్లించాలి. ఇదిగాక మార్కెట్ సెస్సు అదనంగా చెల్లించాలి. కానీ వ్యాపారులు ఈ మార్కెట్‌లో వ్యాపారం

తొరవ 14వ పేజీలో



ఈ అందాలు మూణ్నాళ్లే.

# నెల్లూరు పోలీసులు సరసులే!

నెల్లూరు పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న ఎస్ఐలు, సిఐలు, డిఎస్పీలలో మంచి వాళ్ల కన్నా చెడ్డవాళ్లే జాస్తి. పోలీసు యూనిఫారం ధరించి వారు చేసే దౌర్జన్యాలు, అరాచకాలకు అంతే లేకుండా పోయింది. మరీ బహిరంగంగా బయటపడినప్పుడు మాత్రం ఉన్నతాధికారులు వీరిని సస్పెండ్ చేయడం జరుగుతుంది. నిన్న మొన్నటి వరకు బాలాజీనగర్ సిఐగా పనిచేసిన రామరాజు సరస శృంగార కేళి 'ఎన్‌టివి' ద్వారా రెండు రోజులపాటు రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేయడంతో

### రాష్ట్ర వ్యాప్తంగా చాటిచెప్పిన రామరాజు

విధిలేక పోలీస్ అధికారులు ఆయన్ను సస్పెండ్ చేశారు. రామరాజు సిఐ కాకమునుపే మంచి కళాకారుడు, ఉపన్యాసకుడు; హరిదాసు. ఈ మహానుభావుడు ఏదైనా కేసుల వ్యవహారమై పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే మహిళలను తన వికారపు మాటలతో వేధించే వాడు. ఎందరు మహిళలు ఈ విషయాన్ని బహిరంగంగా చెప్పుకో గలరు? పాపం పండడంతో ఈ మాటల బలహీనతే అతన్ని సస్పెండ్ చేయించింది.

నెల్లూరు ఎన్టీఆర్ నగర్‌కు చెందిన రమ అనే మహిళకు శివ అనే

తొరవ 14వ పేజీలో



ఈ ఇరుకు రోడ్లపై ట్రాఫిక్ ఎలా నడుస్తుంది.

# అందమైన ఐలాండ్స్ వెనుక అవినీతి

నెల్లూరు నగరంలో వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసిన అందమైన ట్రాఫిక్ ఐలాండ్స్ చూసి పులకించని హృదయముండదు. కానీ వీటి నిర్మాణం వెనుక దాగిన అవినీతిని చూస్తే ఆశ్చర్యపోక తప్పదు. నగరంలోని ఎసి సెంటర్,

### పైన పటారం లోన లొటారం

నర్తకి సెంటర్, గాంధీబొమ్మ, విఆర్‌సి, మద్రాస్‌బస్టాండ్, కెవిఆర్ పెట్రోల్‌బంకు కూడళ్లలో ట్రాఫిక్ ఐలాండ్స్ కొత్తగాకట్టి ప్రారంభించేశారు. బోసుబొమ్మ, కనక మహల్ సెంటర్లలో వీటి ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ ఛీంటీల్ల ఏర్పాటుకు నెల్లూరు కార్పొరేషన్ రెండు కోట్లు, ఎమ్మెల్యే గ్రాంట్ నిధులు 50లక్షలు, రోడ్లు భవనాల శాఖ 20 లక్షల రూపాయల నిధులు ఇచ్చింది. దరిదాపులు మూడు కోట్ల రూపాయల నిధులతో జరిగిన ఈ పనులు తూతూ మంత్రంగా జరిగాయి. విఆర్‌సి, మద్రాస్ బస్టాండ్‌లలో ఆనం జయకుమార్‌రెడ్డి ప్రత్యక్షంగా, మిగతాచోట్ల ఈ పనులు పరోక్షంగా చేపట్టి సొమ్ము చేసుకొన్నారు. ఈ పనులను పర్యవేక్షించాల్సిన ఆర్ అండ్ బి అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం వల్ల నాసి రకంగా పనులు జరిగాయి. పనికి మాలిన సిమెంటు, రాళ్లు, ఇసుక ఉప

తొరవ 14వ పేజీలో

# రోడ్లు విస్తరిస్తేనే ట్రాఫిక్‌కు లైన్ క్లియర్!

నెల్లూరు నగరంలోని ట్రాఫిక్ నడతను ఎస్పీ బి.మల్లారెడ్డి 24వ తేదీ స్వయంగా రంగంలోకి దిగి పరిశీలించారు. కెవిఆర్ పెట్రోల్ బంకు నుంచి ఆత్మకూరు బస్టాండ్ వరకు. అక్కడ నుంచి రామలింగాపురం వైపుకు వెళ్లి చూశారు. ఆ తరువాత విలేకరులతో మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా వుంది. కార్పొరేషన్ శ్రద్ధవహించి రోడ్ల విస్తరణ పనులు పూర్తిచేస్తే తప్ప ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించలేం. కొత్తో గొప్పో ట్రాఫిక్ నడత మార్చును మాగుంట విగ్రహం, నెహ్రూబొమ్మ, అంబేద్కర్, సుందరయ్య, బోసుబొమ్మ విగ్రహాల సెంటర్లలో 30 లక్షలు వెచ్చించి ట్రాఫిక్ సిగ్నల్స్ పెడతామన్నారు. ఈ నిధులను భరించమని కార్పొరేషన్‌ను కోరినట్లు చెప్పారు. అదే విధంగా గాంధీ బొమ్మ సెంటర్ నుంచి విఆర్‌సి వరకు రోడ్డు మధ్యలో చిన్న గోడను కడతామన్నారు. రెండుచోట్ల రోడ్డు దాటే వసతి కల్పిస్తామన్నారు. నగరంలో ట్రాఫిక్ గందరగోళంగా తయారైన దృష్ట్యా ప్రజలు, వాహనాలు నడిపే వారు ట్రాఫిక్ పోలీసులతో సహకరించాలని ఎస్పీ కోరారు. ఎస్పీ ట్రాఫిక్‌పై దృష్టి నిలిపితే సమస్య కాస్తయినా తగ్గుతుంది.

### ఎస్పీ సలహా

# మోడలింగ్ బెస్ట్!



బాలీవుడ్‌లో బ్రౌన్ కళ్ళ బేబి కంగనారనౌత్ ఈ ఏడాది రోషన్, ఫ్యాషన్, రాజ్-2 చిత్రాల్లో నటిస్తూ బిజీగా వుంది. ఆమెను చూస్తే కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టక మానదు. దీనికి తన బ్రౌన్ కలర్ కళ్ళే కారణమంటోంది ఈ భామ. ఇప్పటి వరకు అరడజను పైగా సినిమాల్లో నటించిన కంగనా ఇంకా తాను నటనలో ఓనమాలే నేర్చుకుంటున్నానని చెబుతుంది. నిజానికి నాకు సినిమాలు చెయ్యడం కన్నా మోడలింగ్ చేయడమే ఇష్టం. ఎందుకంటే సమయం కలిసొస్తుంది. పైగా డబ్బులు బాగా ముడతాయి. ఇలా నెలల తరబడి షూటింగ్‌లో పాల్గొనే అవసరం వుండదు. అంతేకాదు ప్రతిచిత్రం ఒక పరీక్ష. చేసిన సినిమా విజయవంతం అయితేనే మళ్లీ అవకాశాలు వచ్చేది. అదే మోడలింగ్‌లో జయాపజయాలతో పనిలేకుండా ఎప్పుడూ బిజీగా వుండొచ్చు అంటోంది ఈ అందాల నటి. సంపాదన నేర్చిన భామ ఎన్నైనా మాట్లాడుతుంది.

# ఐశ్వర్యకు ఆరు కోట్లు



పెళ్లి గురించి ఐశ్వర్యారాయ్ పెక్కిస్తుంటు, పెళ్లి తర్వాత వార్తలలోనే వుంటుంది. ఇప్పుడో అద్భుత రికార్డును సొంతం చేసుకొని ఐశ్వర్య అందరి నోళ్లలో నానుతుంది. మామూలుగా బాలీవుడ్‌లోని కథానాయికలకు ఎక్కువ పారితోషికంగా ఇస్తారని అనుకుంటారు. అక్కడి కంటే దక్షిణాదినే ఎక్కువ గిట్టుబాటు అవుతుందని లెక్కలు చెబుతున్నాయి. హిందీ సినిమాలో నటించినందుకు ఐశ్వర్యారాయ్‌కు రెండు కోట్ల రూపాయలు పారితోషికంగా ఇస్తారు. అయితే రజనీకాంత్ 'రోబో'లో నటించేందుకు ఆమె ఏకంగా ఆరు కోట్ల రూపాయలు డిమాండ్ చేసిందట. ఈ సినిమా ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కావడంతో అడ్వాన్సుగా 1.5 కోట్లు ఇచ్చి ఒప్పందం చేసుకొన్నారట నిర్మాతలు. భారతీయ చిత్రసీమలో ఇంత ఎక్కువ పారితోషికం అందుకొంటున్న తొలి కథానాయిక ఐశ్వర్యారాయ్. రోబో సినిమా షూటింగ్ వేసవిలో మొదలవుతుంది. ఈ సినిమా బడ్జెట్ 110 కోట్ల పై మాటే.

# దిగులుపడ్డ మీరా!

బంగారం, వాన చిత్రాల్లో నటించిన హీరోయిన్ మీరాచోప్రా తెలుగులో మంచి బ్రేక్ కోసం ఎదురు చూస్తుంది. తాను తెలుగులో నటించిన రెండు చిత్రాలు విజయవంతం కాకపోవడం, నితిన్‌తో తానుచేసిన సత్యం, శివం, సుందరం విడు

దలకు నోచు

కోక పోవ

డంతో భవిష్యత్తులో ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో తెలీక తికమక పడుతుంది. తెలుగులోనే కాదు తమిళంలో కూడా అంతంత మాత్రమే అవకాశాలు వస్తుండటంతో ఇక లాభం లేదనుకొని కన్నడ పరిశ్రమపై ఆమె దృష్టి సారించింది. ఇప్పుడు కన్నడంలో రెండు చిత్రాల్లో చేస్తుంది. ప్రస్తుతానికి బెంగుళూరు వెళ్తున్నాను. అవకాశాలొస్తే హైదరాబాద్ వస్తానని స్పష్టం చేసిందీ భామ. మీరా అందాల భామే అయినా అదృష్టం మాత్రం కలసి రావడం లేదు.



# అందాలు ప్రదర్శిస్తా!



పాత్ర డిమాండ్ చేస్తే అందాల ప్రదర్శనకు తనకు ఎటువంటి అభ్యంతరం లేదంటోంది సెక్సీ డాల్ నేహాధూపియా. అమ్మడు 'జూలీ' సినిమాలో చేసిన ప్రదర్శన యువత మతులు పోగొట్టిందే తప్ప ఆ తర్వాత ఆమెకు సరైన అవకాశాలు వచ్చేలా చేయలేదు. నేహాధూపియా నటించిన 'మిథ్య' గతవారం విడుదలైంది. ప్రస్తుతం అర్థవంతమైన పాత్రల కోసం చూస్తున్న నేహా అవసరమైతే ఎక్స్‌పోజింగ్ చేసేందుకు కూడా అభ్యంతరం లేదంటుంది. ఇండియాలో బట్టలు తీసి దేహ ప్రదర్శన చేస్తే ఏమేమో మాట్లాడుతారు. కానీ విదేశాల్లో మాత్రం ఎక్స్‌పోజింగ్ పాత్రకు అనుగుణంగా లేకపోతే తిప్పికొడతారని తెలివిగా చెబుతుంది. ఈ మాటలను బట్టి చూస్తే నేహా చక్కని పాత్రలు పోషించాలనుకొంటుందా? లేక ఎక్స్‌పోజింగ్ పాత్రలైనా పర్వాలేదని చెబుతోందా అనే అంశం అర్థం కావడం లేదంటున్నారు బాలీవుడ్ జనాలు. సినిమాలు చేతిలో లేకపోయినా నిరంతరం వార్తల్లో వుండేందుకు నేహాధూపియా రకరకాల ఎత్తులు వేస్తుంది. అదే ఇదీ...

### మురళీకృష్ణ గోపాలయ్య సేవా నిరతికి నిలువుటద్దం

# శ్రీమాతా అన్నపూర్ణేశ్వరి వృద్ధుల ఆశ్రమం!

ఎంత సంపాదించావు అనేకంటే ప్రజలకు ఎంత సేవచేశావు అనేది ముఖ్యం. సమాజంలో ఎందరో ధనవంతులు, కోట్లకు పడగలెత్తిన వాళ్లు



నెల్లూరు జాకీర్ హుస్సేన్ నగర్‌లోని శ్రీమాతా అన్నపూర్ణేశ్వరి వృద్ధుల ఆశ్రమం.

వున్నారు. వారిలో సేవాభావం, ఆపన్నులను ఆదుకోవాలని, చేతనైనంతలో సహాయం చేయాలన్న ధ్యాస, ధృక్పధం వున్నవారు కొద్దిమందే. తనకు వీలు కలిగినంతలో ప్రజలకు సేవచేస్తూ, అన్నదాతగా, సేవాతత్పరునిగా పేరు గడించిన వ్యక్తి నెల్లూరులోని మురళీకృష్ణ హోటల్స్ అధినేత గోపాలయ్య ఇంటిపేరు గ్రోను అయినా తన హోటల్ పేరునే ఇంటి పేరుగా చేసుకొని ప్రజలలో గుర్తింపు పొందిన వ్యక్తి మురళీకృష్ణ గోపాలయ్య. వ్యాపారంలో క్షణం తీరికలేకుండా తలమునకలై వుండే గోపాలయ్య, జీవిత పడమటి సంధ్యలో వుండే వారి కోసం నెల్లూరు నగరంలో ఒక వృద్ధాశ్రమాన్ని స్థాపించి అందరూ వుండి ఎవరూలేని ఏకాకులుగా మారిన వారిని, నా అనేవారు లేక అనాథలుగా మిగిలిన వారిని చేరదీసి వారికి అన్నీతానై ఏ లోటూ లేకుండా కుటుంబ సభ్యులకంటే మిన్నగా ప్రేమానురాగాలు పంచుతూ, ఆప్యాయతతో అక్కున చేర్చుకొంటున్నారు. జాకీర్‌హుస్సేన్ నగర్‌లో శ్రీమాతా అన్నపూర్ణేశ్వరి పేరుతో వృద్ధాశ్రమాన్ని నెలకొల్పడం ఆయనలో దాగిన సేవా నిరతికి నిదర్శనం. ఎందరో అభాగ్యులకు, ఆపన్నులకు సహాయ సహకారాలు అందించిన గోపాలయ్య అనాథలుగా జీవిత చరమాంకంలో వుండే వారి కోసం ఏదో చేయాలనే తలపుతో 2002వ సంవత్సరంలో ఈ వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆ ఆశ్రమ ప్రాంగణంలోనికి అడుగిడిన వారికి చక్కటి వాతావరణంలో శుభ్రంగా కనిపించే ఆవరణం, నిత్యం వినవచ్చే భగవద్గీత, భగవన్నామ స్మరణలతో భక్తి భావాన్ని ఎక్కడి వారో, ఒకరికి ఒకరు సంబంధంలేని వృద్ధులు మహిళలు, పురుషులు ఒకే కుటుంబంగా, వసుధైక కుటుంబంగా కలిసి మెలసి వుండడం కనిపిస్తుంది. 25 మంది సభ్యులకు పూర్తిగా ఉచితంగా, మరో 25 మంది వద్ద కొద్దిపాటి రుసుము వసూలు చేస్తూ ఉదయం లేచింది మొదలు నిద్రించే వరకు వేళకు ఆహారాన్ని అందించడంతోపాటు ఉచి

> చిన్నతనంలో ఎన్నో కష్టాలు పడి స్వయంకృషితో పైకెదిగి నెల్లూరు మురళీకృష్ణ హోటళ్ల నిర్వాహకునిగా అందరికీ సుపరిచితుడైన గోపాలయ్య జాకీర్‌హుస్సేన్ నగర్‌లో నెలకొల్పిన వృద్ధుల ఆశ్రమం పండుటాకులకు అండగా వుంది.



వృద్ధుల ఆశ్రమం వద్ద తన ఆత్మబంధువు ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం ప్రభృతులతో గోపాలయ్య

తరువాయి 14వ పేజీలో

## ఉత్తరక్రియలు



నైనం ఛిన్దన్తి శస్త్రాణి, నైనం దహతి పావక: !
నచైనం క్లేదయ న్త్యాపో, నశోషయతి మారుత:!!
(ఆత్మను ఆయుధాలు నరకలేవు, అగ్ని కాల్చలేదు,
నీరు తడపలేదు, గాలి ఎండబెట్టనూలేదు.)

నిరంతర శ్రమకోర్చి మమ్మల్ని ఉన్నత శిఖరాలకు చేర్చిన మీరు మమ్ము దు:ఖ సాగరంలో ముంచి తిరిగిరాని లోకాలకు తరలి వెళ్లారు. మాపై మీరు చూపిన ప్రేమానురాగాలు మా హృదయాంతరాలలో పదిలపరుచుకుంటాం. ఇక నుండి మీ ఆశీస్సులు సదా మాకు ఉండాలని కోరుకుంటూ... మీ ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో..

**పెద్ద కర్మ : తేది 08-03-2008 శనివారం ఉదయం 10-30 గం॥లకు నెల్లూరుజిల్లా, నార్త్‌రాజుపాళెంలోని మా స్వగృహమునందు జరుగును.**

### శ్రీమతి పోలంరెడ్డి క్రిష్ణమ్మ గారు

మరణం : 21-02-2008

భర్త
పోలంరెడ్డి వెంకురెడ్డి

సోదరుడు - వదిన
కట్టంరెడ్డి కోటారెడ్డి - పద్మావతమ్మ

| కుమారులు | కోడళ్ళు | మనుమలు | మనుమరాళ్ళు |
|---|---|---|---|
| పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే, కోవూరు. | అరుణ | దినేష్‌రెడ్డి | దివ్య |
| పోలంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి | సుప్రజ | | శాలిని, సారిక |
| పోలంరెడ్డి వెంకట్రామిరెడ్డి | సుభాషిణి | శ్రీనాథ్‌రెడ్డి, శ్రీదీప్‌రెడ్డి | |
| పోలంరెడ్డి శ్రీధర్‌రెడ్డి | విజిత | విపుల్‌రెడ్డి | దివ్య |

| కుమార్తెలు | అల్లుళ్ళు | | |
|---|---|---|---|
| మాతూరు జయలక్ష్మి | రామసుబ్బారెడ్డి | సురేంద్రరెడ్డి - ప్రమీల | |
| ఉమ్మారెడ్డి ఇంద్రసేనమ్మ | వెంకటరమణారెడ్డి | సుజయ్‌రెడ్డి, అజయ్‌రెడ్డి (మునిమనుమలు) విజయ్‌కుమార్‌రెడ్డి - లక్ష్మీప్రసన్న | వినిత - గునుపాటి శ్రీధర్‌రెడ్డి |
| కట్టంరెడ్డి కమలమ్మ | రమణారెడ్డి | సుమన్‌రెడ్డి | సుజన |

# urs Real Estate



జాహ్నవి
సరోవర్
గ్రీన్‌ఫీల్డ్‌లో నివాసం

SAROVAR GREEN FIELDS

## నేటి మదుపు... రేపటికి రెట్టింపు...



నిజం..
కచ్చితం..!
జాహ్నవి 'బై బ్యాక్' పథకం

**శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ సమీపం**

సరోవర్ గ్రీన్‌ఫీల్డ్స్ లో భూమి కొనండి. రెండేళ్ల తర్వాత రెట్టింపు డబ్బు పొందండి.

వివరాలకు:
9989122638



**Dr. Ln. Bhargava Ram Sarvepalli**
Chairman & Managing Director

venture from :

JAHNAVI

**Jahnavi Infrastructures (P) Ltd.**
Flat No. 102, 'A' Block, Maheswari Towers, Opp. Music World,
Road No.1, Banjara Hills, Hyderabad - 34.
E-mail : jahnavi_realtors@yahoo.co.in
web: www.jahnaviinfrastructures.com

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354. Offset Printing at Zaminryot Press, Nellore.